తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
05 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## అక్రమ మట్టి, ఇసుక రవాణా పై ఉక్కుపాదం..

- అనుమతిలేని తరలింపు పై ప్రత్యేక నిఘా..
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు..
- కేసులు నమోదు.. వాహనాలు సీజ్
- జరిమానా విధించి ప్రభుత్వ ఖజానాకు జమ..

వార్తా మెయిన్ పేజీలో





## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో బంగారు పతకం సాధించిన సింబా

- సిపి అభినందనలు..
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ "సింబా" ఎంపిక..

వార్తా మెయిన్ పేజీలో

## పోచారం ప్రాజెక్టు ఎగువపై అక్రమంగా సాగు నీటిని తరలిస్తున్న మోటార్లను తొలగించాలి

నాగిరెడ్డిపేట్,ఆగస్టు 4 జనం సాక్షి...



పోచారం ప్రాజెక్టు ఆయకట్టు క్రింద సాగుచేస్తున్న ఖరీఫ్ పంటల కోసం పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని నాగిరెడ్డిపేట మండల రైతులు సోమవారం తహాశీల్దార్ శ్రీనివాసరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టు ఆయకట్ట క్రింద 95 శాతం వరినట్లు వేశారన్నారు.ప్రస్తుత వర్షం పరిస్థితుల నేపథ్యంలో పంటలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని,వేసిన పంటలను రక్షించుకునేందుకు పోచారం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని పంటల సాగు కోసం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం ప్రాజెక్టులో 14 ఫీట్ల నీరు ఉన్నప్పటికీ పంటల సాగు కోసం విడుదల చేశారన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 17 ఫీట్లకు నీరు నిలువ ఉందని,ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే రైతులు వేసిన పంటలు దక్కుతాయన్నారు.ప్రాజెక్టు ఎక్కువ బాగాన ఉన్న గ్రామాల రైతులు ప్రాజెక్టులో అక్రమంగా సుమారు 500 వరకు విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసుకొని వేల,,ఎకరాలలో పంటలు సాగు చేసుకుంటున్నారని,దీంతో ప్రాజెక్టులో ప్రతిరోజు దాదాపు 3 ఇంచుల నీరు తగ్గిపోతున్నాయన్నారు.ప్రాజెక్టుపై భాగంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లను తొలగించి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు బొల్లు నరసింహ రెడ్డి,మాజీ ఎంపీపీ దివిటీ రాజ్ దాస్,మాజీ జెడ్పిటిసి జయరాజ్,నాయకులు రామకృష్ణ,ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామ శివారులో ఉన్న రాంరెడ్డి చెరువు ఆయకట్టు క్రింద సాగు చేస్తున్న పంటల కోసం పోచారం ప్రధాన కాలువపై ఉన్న శిథిలావస్థకు చేరుకున్న ధోనిని తొలగించి నూతన ధోనిని ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు తహసిల్దార్కు వినతి పత్రం అందజేశారు. పోచారం ప్రధాన కాలువపై గతంలో నిర్మించిన ధోని పూర్తిగా శిథిలావస్థకు చేరి ధోని పైనుండి నీళ్లు వెళ్లలేక పంటల సాగుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. శిథిలావస్థకు చేరిన ధోని స్థానంలో నూతన ధోనిని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.



వార్తా మెయిన్ పేజీలో

## సర్కారు దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బిఅంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

## మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని మండల విద్యాధికారికి వినతి

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 04,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని మిడ్డే మిల్స్ కార్మికులు మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలని మండల విద్యాధికారి జి. కృష్ణహరికి సోమవారం మిడ్డే మిల్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి జిల్లా కార్యదర్శి మీసం లక్ష్మణ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. గత సంవత్సర కాలం నుండి కోడిగుడ్ల బిల్లులు, వంట బిల్లులు సకాలంలో రాక అప్పులు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని ప్రభుత్వాలు నెల నెలకు బిల్లులు చెల్లించక నెలల తరబడి పెండింగ్లో ఉండడం మూలంగా కిరాణా షాపు వాళ్లు ఉద్దరించే పరిస్తితి లేదని మిడేమిల్స్ కార్మకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం 10000 జీతాన్ని ఇస్తానని చెప్పి నేటికి అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. నిత్యవసర ధరలను పెంచి మెనూ ప్రకారం చార్జీలు చెల్లించాలని, ఒక కూర డబ్బులు ఇచ్చి రెండు కూరలు వండాలని ఒత్తిడి తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు. గత 24 సంవత్సరాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికులను దోపిడి చేస్తూ శ్రమ దోపిడి గురిచేస్తు న్నాయని, శ్రమకు తగ్గ వేతనం చెల్లించకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా 60 సంవత్సరాలు దాటిన కార్మికులందరికి 90వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణి చేయాలని కోరారు. ఈ నెల 6,7 తేదిలలో తెలంగాణ వ్యాప్తంగా వంటలు బంద్ చేసి రెండు రోజులు సమ్మెకు వెళ్తున్నారు. ఈ నెల 6, 7 తేదిలలో జరిగే సమ్మెకు మండలంలో ఉన్న మధ్యాహ్నం భోజన కార్మికులందరు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించక పోతే సెప్టెంబర్ 1వ తేది నుండి నిరవధిక సమ్మెకు వెళ్తుమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు బాలరాజు, నర్సవ్వ, సత్తవ్వ, శ్యామల, జ్యోతి, లక్ష్మి, దేవలక్ష్మి, నిర్మల, లావణ్య, మల్లవ్వ, లత, దేవక్క, నర్సవ్వలు పాల్గొన్నారు.




## రెంజల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

అభివృద్ధి పనులు, భూ భారతి దరఖాస్తులపై అధికారులతో సమీక్ష



వార్తా మెయిన్ పేజీలో

## సేవా స్పూర్తిని చాటిన స్నేహితులు

### క్లాస్మేట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామగుండం, జనంసాక్షి :**స్నేహితుల దినోత్సవం రోజున మిత్రులందరూ కలిసి ఎక్కడైనా వినోదం చేసుకుంటారు.కానీ విశాదంలో ఉన్న తోటి మిత్రుని కుటుంబానికి అండగా ఉండి స్పూర్తిగా నిలిచినమిత్రబృందం. వారే రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 19 86.87 బ్యాచ్ పూర్వ విద్యార్థుల బృందం. తన తోటి క్లాస్మేట్ మిత్రుడు సయ్యద్ మహ్మద్ ఇటీవల గుండె పోటుతో అకాల మరణం పొందాడు. ఈ విశాద సమయంలో స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని. తోటి మిత్రు లబృందం పోగుచేసిన రూ 30.000 నగదును. సోమవారం అయన నివా సానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పిం చి.అనంతరం మృతుని భార్యకు పోగుచేసిన నగదును అందజేసి.మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి సేవా స్పూర్తిని చాటడం పట్ల పలువురు అబి,నందించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు కందుల పోచం. అలీ బాబు. హాఫీసోద్దీన్. కందుల సత్యనారా య ణ. ఆర్ రవీందర్ రావు. ఎడ్ల శేషు. ఎండీ మొయినొద్దీన్. ఉప్పల్. హే మంత్ కృష్ణ. బీ వెంకటేష్ తదితరులున్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవ ర్గంలోని మంథని మండలం ఆరేంద గ్రా మానికి చెందిన గాడపు రాజేశ్వరి కి 4.00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించా రు. రాజేశ్వరి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 4.00 లక్షలు మం జూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయ కుడు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయి ంచిన మంత్రి శ్రీధర్‌బాబుకు సదరు బాధితకుటుంబ సభ్యులుధన్యవాదాలు తెలియజేశారు.

## సిరికొండ గ్రామలో తల్లి పాల వారోత్సవాలు



**కథలాపూర్, ఆగస్టు 4 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని తల్లి పాల వారోచ్చావాలలో భాగంగా సిరికొండ గ్రామలో అంగన్వాడీ కేంద్రం లో అన్నప్రా శా న కార్య క్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ కార్యక్రమం లో తల్లి పాల ప్రాముఖ్యత గురించి.ముర్రు పాల గురించి తల్లులకు ఐసిడిఎస్ సూపర్ వైసర్ హైమది మేడం అవగాహనా కలిపించారు.ఈ కార్యక్రమం లో పాలొ గొన్నవారు అంగన్వాడీ టీచర్స్ ప్రతిభ, సువర్ణ, సోమలత, సునంద, హెల్త్ సూపర్ వెసర్ మమత మేడం, ఆశా. అన్నపూర్ణ ఆయమ్మ పాలొగొన్నారు.

## అక్షర వనంనీ సందర్శించిన ఉపాధ్యాయ బృందం



**కథలాపూర్, ఆగ స్టు 3 (జనం సాక్షి ) :** కథలాపూర్ మం డలంలోని ఉపాధ్యా య బృందం ప్రాథ మిక విద్యా బోధనా అభ్యాస నాన్ని. నూ తన మైన, సృజనాత్మక .. అంశాలతో మెలకువలతో విద్యార్థులకు అందించే ప్రయత్నం చేసి.. విద్యార్థులకు గుణాత్మక విలువలతో పాటు నైతిక విలువలు పెంపొందించే ప్రక్రియ లో భాగంగా కథలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అర్జున్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా లో గల కల్వకుర్తి వందేమాతరం ఫౌండేషన్ వారి “అక్షర వనం”ను సందర్శించిన కథలాపూర్ మండల వన్ డే వర్క్ షాప్ కై వెళ్లిన అక్షర యోధులైన ఉపాధ్యాయులు .. శ్రీనివాస్ రెడ్డి.పరమేశ్వర్.బాల కిషన్ సుధాకర్.కృష్ణా రావు,రవి, సతీశ్, విష్ణు,జగన్,రాజేశం, వాసు,చిరంజీవి.శేఖర్. పాల్గొని వస్తున్నారు.

## గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి : ఏఎస్పీ శేషాద్రిని



**బోయినపల్లి, ఆగస్టు 03 (జనం సాక్షి):**వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్లను సోమవారం తనిఖీ చేసిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని ఐపీఎస్, స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, కిట్ ఆర్టికల్స్, జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులను సమీక్షించారు.పెండింగ్ కేసులపై సమగ్రంగా రివ్యూ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని మాట్లాడుతూ, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి అని పేర్కొన్నారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ముందస్తు ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.గ్రామాల్లో తరచూ సందర్శనలు చేయాలని, ప్రజలతో తత్సంబంధాలు మెరుగుపరచాలని, ఏ చిన్న సంఘటన జరిగినా తక్షణమే తెలిసేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టి, వారి కదలికలను గమనిస్తూ తాజా సమాచారం నమోదు చేయాలని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజూ వాహనాల తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.తదుపరి స్టేషన్ల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కీలక చర్యలు తీసుకున్నారు.ఈ తనిఖీల్లో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు రాజాకుమార్, అంజయ్య పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా కొండల్ రెడ్డి



**ముస్తాబాద్ ఆగస్టు 4 (జనం సాక్షి ):**ముస్తాబాద్ మండలం నామాపూర్ ఆదర్శ పాఠశాల నూతన ప్రిన్సిపల్ గా కొండల్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి అధ్యాపకులు సిబ్బంది సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తానని ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా బోధనా పద్ధతులను చేస్తూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా సమిష్టిగా పని చేస్తామని తెలిపారు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ కు పాఠశాల సిబ్బంది పుష్పగుచ్చమిచ్చి స్వాగతం పలికారు

అర్థశాస్త్రము బోధించే అధ్యాపకుని నియామకానికి దరఖాస్తులు ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపదికన పనిచేయుటకు ఎకనామిక్స్ అర్థశాస్త్రము బోధించుటకు అర్హతలు కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు దరఖాస్తు చేసుకొనుటకు ఆగస్టు ఆరవ తేదీ నియమించామని నిర్ణయించామని ఆగస్టు 7వ తేదీన పాఠశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూకి హాజరు కావాలని ప్రకటనలో తెలిపారు

## నూతన బాధ్యతలు చేపట్టిన ఏపిఎం స్వరూప



**ముత్తారం ఆగస్టు 04 (జనంసాక్షి)** ముత్తారం మండల ఐకెపి ఎపిఎం గా సోమవారం రోజున స్వరూప బాధ్యతలు స్వీకరిం చారు.గతంలో ఇక్కడ 10 సంవత్సరాల పాటు విధులు నిర్వహి ంచిన ఏపీఎం దొమ్మటి పద్మ రామగిరి మండలంకు బదిలీ పై వెళ్లారు.ఈ సందర్భంగా నూతనంగా ఏపిఎం గా బాధ్యతలు నిర్వహించిన అధికారిని కార్యాలయ సిబ్బంది సీసీలు తిరుపతి, రాజ్యలక్ష్మి,రాధిక సి ఓ మల్లేష్, ఏ సి కవిత కలిసి ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని తెలిపారు. సంఘాలలో నగదు రికవరీ పై దృష్టి సారిస్తానని స్వరూప చెప్పారు

## ప్రజా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేయాలి

### అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అన్వర్



**మంథని,ఆగస్టు 4 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అధికారులు పనిచేయాలని అధికార కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ అధికారులను కోరారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ సోమవారం మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై, ఇన్చార్జి ఎంపీఓ, ఈజీఎస్ ఏపీవో, ప్రభుత్వ వైద్యురాలు తదితర శాఖల అధికారులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని వారికి సూచించారు. ఆయన వెంట ఏఎంసీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, కాంగ్రెస్ నాయకులు మల్యాల తిరుపతి, ఎండి. ముస్తాక్, పిల్లి శేఖర్, కిషన్ రెడ్డి, నవునూరి నర్సాగౌడ్, అనవేన లక్ష్మీరాజ్యం, గుంజపడుగు రవి, ఇరుగురాల సంతోష్, బోనాల సత్యం, షౌకత్ ఖాన్, సాట్ల గట్టయ్య, మల్యాల మహేష్, పంజా సాయిరాం తదితరులు ఉన్నారు.

## సోమేశ్వరుకి వరద పాశం సమర్పించుకున్న భక్తులు



మల్లాపూర్ ఆగస్టు04, ( జనం సాక్షి) మల్లాపూర్మండల కేంద్రంలో కొలువు దీరిన శ్రీ కనక సోమే శ్వర స్వామి ఆలయ ప్రాంగణం సోమవారం భక్తు లతో కిట కిటలాడింది. శ్రావణమాసంలోని రెండవ సోమవారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శివారాధన చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వేకువ జాము నుండి భక్తులు కాలినడకన కొండపైకి చేరుకొని కోనేటి స్నానమాచారించి స్వామికి అతి ప్రీతిపాత్రమైన వరద పాయసాన్ని తయారు( బిల్లపు అన్నము) చేసుకుని ఆలయం చుట్టూ దప్పుచ ప్పులతో తిరుగుతూ ఆలయం గజ స్థంభం ఎదురుగా ఉన్న స్థలంలో వరద పాయసాన్ని పోసి కోరిన కోర్కెలు తీర్చే సోమేశ్వరుడికి నైవేద్యం సమర్పించుకున్నారు. సోమేశ్వరడి కొండపైకి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కోనేటి నీటిని శివాలయంలో ప్రధానార్చకులు బలపల్లి ప్రభాకర్ శర్మ ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ కోనేటి నీటిని భక్తులు ఇండ్లలోకి తీసుకువెళ్లి పాడిపంట బాగుండాలని ఆ నీటిని చల్లుకుంటారు. వేకువ జామున నుండే ఆలయ ప్రాంగణం శివనా మస్కరణతో మార్మోగింది. శివాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి అన్నదాన ప్రసాదాన్ని వితరణ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు నిందలు వేస్తున్నారు

**మల్లాపూర్, ఆగస్టు04( జనంసాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు నిందలు వేస్తున్నారు అని మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించిన ప్రెస్ మీట్లో మొగిలిపేట మాజీ సర్పంచ్ వంతడుపుల నాగరాజు మాట్లాడుతూ మొన్న కృష్ణారావు కు విసిరిన సవాలుకు టిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లడంతో ఎక్కడికక్కడ పోలీసుల నిర్బంధంతో అడ్డుకునే ప్రయత్నం చేశారు మరి సరిపడినంత యూరియా ఉన్నప్పుడు రైతులు లైన్లో ఎందుకు నిలబడుతున్నారు పోలీసుల పహారతో ఎందుకు పంచుతున్నారు మరి మీరు ఇచ్చిన యూరియా ఎక్కడికి తరలి వెళ్తుంది జిలుగు రేటు అడ్డగోలుగా పెంచి రైతు నడ్డి విరిచింది మీరు కాదా ఎమ్మెల్యే సంజయ్ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమే పనిగా పెట్టుకున్న కృష్ణారావు అసలు ఏనాడైనా నియోజకవర్గంలో అభివృద్ధి గురించి చర్చించారా మీరు ఎప్పుడు ఏదో విధంగా ఎమ్మెల్యే ని బదనం చేయాలని కంకణం కట్టుకొని అదే పనిగా



వ్యవహరిస్తున్నారు తప్ప అభివృద్ధి మాట దేవుడెరుగు ఇప్పటికైనా ఇలాంటివి మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చావలసిందిగా కోరుచున్నాము అలాగే నిన్న జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ ని విమర్శించిన నాయకులకు మీ స్థాయి ఏందో మీకు అర్థమవుతుందా కనీసం వార్డ్ మెంబర్ కైనా గెలవని వ్యక్తులు జడ్పిటిసిగా జగిత్యాల జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలిచిన వ్యక్తికి మాట్లాడే అర్హత లేదనడానికి మీ దగ్గర ఏం అర్హత వుంది ఒక్క జడ్పిటిసి గారే కాదు మా టిఆర్ఎస్ ప్రతి కార్యకర్త కూడా మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటారు ఇంకోసారి ఇలాంటి అవాక్కులు వచ్చేవాక్కులు పేలితే సహించేది లేదు ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు కొమ్ముల జీవన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు శరత్ గౌడ్ చిట్యాల లక్ష్మణ్ మండల యూత్ అధ్యక్షులు మేకల సతీష్ పట్టణ అధ్యక్షులు లింగస్వామి రాష్ట్ర నాయకుడు బద్దెనపల్లి ప్రేమ్ దళిత రాజు సురేష్ వంగ రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు



# అద్దె భవనంలోకి పోలీస్ స్టేషన్

**○ఇక్కడి నుంచి అన్ని సేవలు**

**○పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన సిపి**

**శంకరపట్నం ఆగస్టు 4 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలోకి మార్చారు. ఈ అద్దెభవనంలోని నూతన పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రారంభించారు. మండల ప్రజలు నేటి నుండి పోలీసుల సేవలు ఇక్కడినుండే వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ మాధవి, సిఐలు పులి వెంకట్, రామకృష్ణ, కరుణాకర్, కేశవపట్నం ఎస్సై శేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామల యమునా హరికృష్ణకు ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్టు 04 (జనంసాక్షి) :**

ప్రముఖ పుణ్యక్షేత్ర మైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్గా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన సామల యమునా హరికృష్ణ ఎన్నిక కావడంతో, సోమవారం బి ఆర్ఎస్ యువ నేత పురం రమణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు దీకొండ భూమేష్ శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పురం రమణ, దీకొండ భూమేష్ మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల దేవస్థానం కార్యవర్గంలో సుల్తానా బాద్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు సామల హరికృష్ణ సతీమణి యమునకు చోటు లభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా దాడుల కమిటీ జిల్లా కో కన్వీనర్ గా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు కొమురవెల్లి భాస్కర్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. వారి వెంట నమస్తే తెలంగాణ దినపత్రిక గ్రామీణ విలేకరి మధు తదితరులు పాల్గొన్నారు.



# దాసరి రాజన్న జయంతి సందర్భంగా విద్యార్థులకు త్రి భాషా నిఘంటువుల పంపిణీ

**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**

గత సంవత్సరం స్వర్గస్థులైన రిటైర్డ్ హిందీ పండిట్, దాసరి రాజన్న జయంతిని పురస్కరించుకుని సోమవారం,సుల్తానాబాద్ లోని జెడ్.పి.హెచ్.ఎస్. (బాలికల) ఉన్నత పాఠశాలలో నిఘంటువుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాజన్న కుమారుడు దాసరి రమేష్ పేటపెద్దపెల్లి జనరల్ సెక్రెటరీ, శ్రీవాణి ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు తెలుగు-హిందీ-ఇంగ్లీష్ నిఘంటువులను అందజేశారు.దాసరి రాజన్న హిందీ భాషా బోధనకు చేసిన సేవలను గర్ల్స్ హై స్కూల్ నిర్మాణానికి చేసిన కృషిని పలువురు కొనియాడారు.నిఘంటువుల పంపిణీ ద్వారా విద్యార్థులు భాషపై పట్టు సాధించాలని, రాజన్న ఆశయాలను కొనసాగించాలని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విజయ్ రావు కోరారు. అంతేకాకుండా సుల్తానాబాద్ లోని ప్రభుత్వ హైస్కూల్, సుద్దాల లోని యుపిఎస్,స్కూల్, మద్దికుంట హై స్కూల్ లలోని మెరిట్ విద్యార్థులకు కూడా డిక్షనరీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిడివెంకటేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,దాసరి రాజన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్సై పుష్పరాజ్ కు బిజెపి నాయకుల సన్మానం

సదాశివనగర్ ఆగస్టు 4 (జనం సాక్షి) ఎస్సై పుష్పరాజ్ కు సోమవా రం భారతీయ జనతా పార్టీ నాయకులు సన్మానం చేశారు. ఇటీవల సదాశివనగర్ మండలానికి నూతనంగా వచ్చిన సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ ను మార్యదపూర్వ కంగా కలిసి శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపిన ట్లు వారి పేర్కొన్నారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి , ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, తిరుమల చక్రధర్ గౌడ్, సీనియర్ నాయకులు మార రమేష్ రెడ్డి, మోహన్ రాజ్,జిల్లాల రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గంగాధర్, సాగర్ రెడ్డి, కోట్ల రమేష్, క్యామ నరేందర్ మరియు నాయకులు తదితరులున్నారు.

# కాలేశ్వరం కన్నెపల్లి ప్రాజెక్టును దాసరితో కలిసి పాల్గొన్న సంపత్

**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**



సోమవారం బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎల్లంపల్లి, కన్నెపల్లి ప్రాజెక్టును సందర్శించడానికి వెళ్లగా, మాజీ ఎంపీపీ పాల రామారావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, పసర్ల సంపత్, మాజీ ఎంపిటిసి గుర్రం సంపత్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు కన్నెపల్లి ని సందర్శించారు.

# ప్రజల మధ్య జీవన్ రెడ్డికి దేహశుద్ధి చేస్తాం..

## కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి మార చంద్ర మోహన్,మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్

**ఆర్మూర్,ఆగస్టు 4 ( జనంసాక్షి):**

గాందేయవాదంతో జాతీయ స్థాయిలో ఉద్యమాలను చేసిన నిరాడంబర జీవితాన్ని గడిపే ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పై, ప్రజా పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పై,పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పై ఇష్ట రీతిన మాట్లాడితే ప్రజల మధ్య మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని దేహ శుద్ధి చేస్తామని కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి మార చంద్ర మోహన్,మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ హెచ్చరించారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో కాంగ్రెస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసి సోమ వారం మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్లో చేపట్టిన జనహిత పాదయాత్ర జనసంద్రంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు.ప్రజల వద్దకే పాలనగా ప్రజలకు సంక్షేమ




పథకాలు,అభివృద్ధి కాంగ్రెస్ పాలనపై నేరుగా తెలుసుకునేందుకే జనహిత పాదయాత్ర కొనసాగిందన్నారు.వివిధ మాధ్యమాల్లో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని కెసిఆర్ ఫామ్ హౌస్ నుండి బయటకు గెంటివేశారని సమాచారం, దాంతో మతిభ్రమించి,అవివేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.రానున్న రోజుల్లో జీవన్ రెడ్డిని ఏ పార్టీలో తీసుకునే పరిస్థితి లేదన్నారు.10 ఏండ్ల అరాచకాలకు, అక్రమ కేసులకు,దుష్టశక్తి జీవన్ రెడ్డి రాజకీయ చరిత్ర అంతమైందన్నారు. మచ్చలేని కాంగ్రెస్ అగ్ర నాయకుల మీద నిందలు వేస్తే తగిన విధంగా బుద్ధి చెప్తామన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టం జీవన్, మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ పండిత్ పవన్, మాజీ కౌన్సిలర్లు మహమూద్ అలీ, ఫయాజ్,నాయకులు భూపేందర్, ఫయుం,చిట్టి రెడ్డి, అజ్జు, అంకాపూర్ మోహన్,రవి కాంత్ రెడ్డి, నాగరాజు,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**రాయిక ఆగస్టు 4 (జనంసాక్షి ):**
ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని 1,2,8,9,10,12వ వార్డులో, మైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్థానిక మున్సిపల్ వార్డు అధికారులు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణం చేపట్టేలా సూచనలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులురజాక్,గంగారెడ్డి,శేఖర్,కిషన్,విజయ్,హరీష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపి రాజారెడ్డి,మచ్చ శేఖర్,బాపురపు రాజీవ్, కొత్తపెల్లి గోపాల్, తలారి రాజేష్, కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్, బత్తిని నాగరాజు,రాజారెడ్డి,నాయకులు శివ,బొమ్మకంటి నవీన్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ తండా లో రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలి

**ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్**



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పరిధిలోని రాజీవ్ తండా లో రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజావాణిలో సోమవారం జాయింట్ కలెక్టర్ దాసరి వేణు కు ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నో రోజులనుండి అవస్థ పడుతున్న తండా ప్రజల కొరకు ఎటు వెళ్లాలన్న ఐదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని, హైవే రోడ్ రైల్వే ట్రాక్ ఉండడం వలన ఎంతో మంది ఆక్సిడెంట్ కు గురై ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే స్పందించి రాజీవ్ తండాలో అంగన్వాడి కేంద్రం రేషన్ షాపు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ నాయక్, తండా ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్**

**మెట్ పల్లి, ఆగస్టు 04, (జనం సాక్షి)**
జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని టీయుడబ్ల్యూజే (ఐజెయు) అధ్యక్ష,కార్యదర్శులు బూరం సంజీవ్,మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలకు తావివ్వకుండా యూనియన్ లో ఉన్న అందరి జర్నలిస్టుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా టి యు డబ్ల్యూ జే (ఐజెయు) యూనియన్ పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, మహమ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు చిట్యాల శశికుమార్, బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, రాజశేఖర్ , అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఢిల్లీలో జరిగే బీసీ గర్జనకు తరలిన రుద్రంగి కాంగ్రెస్ బిసి నాయకులు

**రుద్రంగి ఆగస్టు 4 (జనంసాక్షి)**
బుధవారం ఈ నల 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఆధ్వర్యంలో బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు హస్తినకు బయలుదేరారు. సోమవారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి బిసి రిజర్వేషన్ ఆమోదించడమే లక్ష్యంగా చేపట్టనున్న ధర్నాలో తాము పాల్గొననున్నామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజల చిరకాల వాంఛగా మారిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని చైర్మన్ తిరుపతి డిమాండ్ చేశారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఏఎంసీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూము జల్పతి ,మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మీణయ,మండల బీసీ కార్యదర్శి గండి నారాయణ తదితరులు ఉన్నారు.

## ఎన్టిపిసిలు మృత్యుంజయ హెూమం..

గోదావరిఖని, జనంసాక్షి :
శ్రావణమాసం ను పురస్కరించుకుని సోమవారం ఉదయం శ్రీ హరిహర దేవాలయం లో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రకుమార్ సమంత, రాఖీ సమంత లోక కళ్యాణం కోసం జరిపిన మహా మృత్యుంజయ హెూమం రుద్రహెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎన్టీపీసీ కు చెందిన పలు డిపార్ట్మెంట్ల అధికారులు ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో

**గాంధారి ఆగస్టు 4 (జనం సాక్షి)**
గాంధారి మండల కేంద్రంలో కరపత్రాలను స్టిక్కర్లను పంపిణీ చేశారని. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా చేస్తుంది. అని ఆరు గ్యారంటీలు అని చెప్పి 420 మోసాలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కింది 6 గ్యారంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయని అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని విశ్వసిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మధుసూదన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వాడి శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు కిష్టయ్య, మండల ఉపాధ్యక్షుడు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్, బాబు, రామారావు, శ్రీనివాస్ సాగర్, శివయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎపిఎం గా బాధ్యతలు స్వీకరించిన పద్మ



**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ఐకెపి ఎపిఎంగా చిలుముల పద్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఏపిఎం శైలజ శాంతి పెద్దపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా.. జూలపల్లి మండల ఏపీఎంగా విధులు నిర్వర్తించిన పద్మ కమాన్ పూర్ ఏపీఎంగా బదిలీపై వచ్చారు. కాగా ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన పద్మ కి ఐకెపి సీసీలు శ్రీనివాస్, ఎల్లమ్మ, సిబ్బంది స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్

**ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన ఇసుక డంప్‌లను సీజ్ చేసినపోలీస్, రెవెన్యూ అధికారులు**

**వీణవంక ఆగస్టు4(జనం సాక్షి)**
వీణవంక ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంప్ లను పోలీసులు,రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు.వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 222 లో గల భూమిలో అక్రమంగా నిల్వ ఉంచిన,ఇసుక డంపులను సోమవారం రోజున రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్,పోలీసుల సమక్షంలో సుమారు 96 ట్రాక్టర్ల ఇసుక టిప్పులను సీజ్ చేసి,కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక నిలువ చేసి తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక నిల్వచేసి ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేనియెడల100 కు ఫోన్ చేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు .




# జగిత్యాల జిల్లా కు 6 న రానున్న"పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ

**జగిత్యాల (జనంసాక్షి):**
వికలాంగుల వృద్ధుల వితంతువుల సన్నాహక సదస్సు ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కథలపూర్ మండల అధ్యక్షులు మారంపెల్లి వినోద్ అధ్యక్షతన భూషణ్ రావు పేట గ్రామంలో వికలాంగులు మరియు వృద్ధులు వితంతువులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లక్ష్మిరాజం పాల్గొన్నారు ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ ఈనెల 6, న జగిత్యాల జిల్లా కేంద్రంలో వికలాంగుల, వృద్ధుల, వితంతుల, మరియు చేనేత పింఛన్ దారుల పెంపు దలకై సన్నహాక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. అలాగే ఆసరా పెన్షన్లు పెంపు కొరకు కోరుట్ల, జగిత్యాల, మరియు నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" ను విజయవంతం చేయాలని వినోద్ పిలుపునిచ్చారు."పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులను వికలాంగులను వితంతువులను చేనేత పింఛన్దారులను ఏకం చేస్తున్నామని తెలియ జేశారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-,లు



అమలు చేసి వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలని అన్నారు. ఎ.ఐ.సి.సి. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగు లకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల బర్తి చేయాలి. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిట్ల శంకర్, రవి నాయక్, రాజేష్, వెంకటేష్, భూమయ్య, అంకయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మండల అధ్యక్షులు అన్వర్ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, పౌల్ట్రీ వ్యాపారి అల్లే దేవదాస్, బోనాల సత్యం తదితరులు శాలువాతో సన్మానించారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ రఫిక్ ను సైతం వారు శాలువాతో సన్మానించారు.

## ఎమ్మెల్సీ కవితకు మద్దతు తెలిపిన ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు

**ఎడపల్లి, ఆగస్టు 4 ( జనంసాక్షి ) :**
42 శాతం బీసీ బిల్లు సాధనలో భాగంగా సోమవారం ఎమ్మెల్సీ కవిత చేపట్టిన 72 గంటల దీక్షకు ఎడపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ మేరకు హైదరాబాదుకు ఎడపల్లి మండల మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు బాబా, వనజ నాగరాజు, పద్మ ముత్తన్న, మోబీన్, కొండేంగల సాయన్న, కత్తుల శంకర్, రవీందర్ గౌడ్, రాచర్ల శేఖర్ రాజులు వెళ్లి ఎమ్మెల్సీ పాల్గొన దీక్షలో కూర్చున్నారు.





## లయన్స్ కంటి ఆసుపత్రిలో అన్నదానం

**బోధన్, ఆగస్టు 4 (జనంసాక్షి) :**
లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆదర్శ ఆర్సీ లయన్ పావులూరి వెంకటేశ్వరరావు గారి మనవరాలు మనోజ్ఞ జన్మదిన సందర్భంగా లైన్స్ ఐ హాస్పిటల్ రాకసిపేట్ లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో PDG లయన్ పోలవరపు బసవేశ్వర రావు మరియు Rc పావులూరి వెంకటేశ్వరరావు సెక్రెటరీ నల్లూరి లక్ష్మీకాంత్ సభ్యులు పావులూరి సుబ్బారావు మరియు పావులూరి మనోజ్ఞ, తేజస్విని, సాయి కీర్తన, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**మంథని, (జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు గుమ్మడి అంజయ్య, సాయి శంకర్, చెప్పాల సమ్మయ్య, జబ్బర్ ఖాన్, బాలయ్య, సొప్పరి సంతోష్, మాజీ సర్పంచులు కుందారపు బాపు, కమ్మగొని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## షర్బత్ కెనాల్ పనులు ప్రారంభం.. వాహనాల దారి మళ్లింపు

### బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్

**బోధన్, ఆగస్టు 4 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని షర్బత్ కెనాల్ పనులు ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నందున వాహనాలను దారి మళ్లించనున్నట్లు బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, షర్బత్ కెనాల్ మరమ్మత్తుల కారణంగా భారీ వాహనాలను, బస్సులను బైపాస్ గుండా తరలించడం జరుగుతుందన్నారు. బాన్సువాడ, వర్ని, రుద్రూర్, రాకాసీపేట్ నుండి వచ్చే వాహనాలను అంబేద్కర్ చౌరస్తా మీదుగా పోస్ట్ ఆఫీస్ నుండి తరలించడం జరుగుతుందన్నారు. అలాగే నిజామాబాద్ నుండి వచ్చే బోధన్, ఆచన్ పల్లి వాహనలను శక్కర్ నగర్ నుండి శివాలయం రోడ్డు మీదుగా తరలించడం జరుగుతుందని కావున వాహనదారులు, ప్రయాణికులు, పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ కోరారు.



# జర్నలిస్ట్ లకు ఇండ్ల కు పట్టాలు ఇవ్వాలి

- ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలి..
- ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంకు స్థలం కేటాయించాలి..

**రాయికల్ ఆగస్టు4(జనం సాక్షి):**
ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాయికల్ మండల శాఖ%ళి%రాయికల్ మండల ప్రెస్ క్లబ్ %రి%ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని ప్రెస్ మిత్రుల ప్రజల సౌకర్యర్థం జెఎసి ప్రెస్ క్లబ్ భవనానికి భూమి కేటాయించాలని మరియు జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చెయ్యాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ,జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ కి మరియు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి వినతి పత్రాలు సమర్పించనైనది,రాయికల్ మండల వ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వ్యవహరిస్తు,ప్రజల సమస్యల పరిష్కకరంతోపాటు ప్రభుత్వం చేపట్టి ప్రతి కార్యక్రమాలను ప్రజలోకి తీసుకెళ్తు నిస్వార్థ సేవ చేస్తున్నా వివిధ మీడియా ఛానల్స్, పత్రికల రిపోర్టర్ లకు రాయికల్ పట్టణంలోని గతంలో డబుల్ బెడ్ రూమ్ లకు ప్రతిపాదించిన దాదాపు రెండు ఎకరాలకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని జర్నలిస్ట్ కాలనీకి కేటాయించి రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ లు మరియు జూనియర్ జర్నలిస్ట్ లను అర్హత ప్రాతిపదికన గుర్తించి వారి పేరున విడి విడిగా




భూమి పట్టాలు మంజూరు చేసి అట్టిభూమిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రత్యేక చొరవతో జర్నలిస్ట్ లకు ఇండ్లు కట్టించి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయవలసిందిగా కోరగా అందరూ సానుకులంగా స్పందించి తమ వంతుగా నిబంధనలు అనుసరించి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమంలో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతకుంట సాయికుమార్, సయ్యద్



రసుల్,మండల అధ్యక్షులు ఇమ్మడి విజయ్ ,మహమ్మద్ షాకీర్, మాలావత్ వెంకటేష్ ,వై కిరణ్ రావు ,తిరుమల శంకరయ్య ,బొమ్మకంటి అనిల్, చెలిమెల మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం.. ప్రజావాణిలో వృద్ధ మహిళ పిర్యాదు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 04 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలోని గాలిబ్ నగర్ కు చెందిన ప్రభావతి అనే మహిళ భర్త పది సంవత్సరాల క్రితం మృతి చెందారు. అప్పటి నుండి ఇద్దరు కుమారులు తనను అక్రమంగా అన్యాయంగా ఇంటి నుండి గెంటి వేయడమే కాకుండా, తన ఇంటి స్థలం వద్ద ఉన్న ఒకటిన్నర ఎకరాల భూమి ఇంటితోపాటు, ఐదున్నర ఎకరాల భూమిని తనకు తెలియ కుండానే పట్టామార్పిడి చేసుకొని తనను ఇబ్బం ది పెడుతున్నారని ప్రభావతి కుమార్తె శ్రీలత, ఆమె మనుమడు రవి సహాయంతో సోమవారం ప్రజావాణిలో తమ సమస్యను ఉన్నతాధికారు లకు తెలియజేయడానికి వచ్చినట్లు బాధితురాలి కుమార్తె పేర్కొన్నారు. అంతేకాకుండా తనకు పెళ్లయిన తర్వాత కట్నం కింద తమ తల్లిదండ్రులు 4 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగిందని, వాటిని కూడా లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అది కూడా తమదేనని తమపై దౌర్జన్యం చేయడమే కాకుండా తమపై దాడులకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తమ తల్లికి పలు రకాల అనారోగ్య సమస్యలు ఉన్నాయని, తమ సోదరులు కొంతైనా సహకరిస్తే ఉపయోగ కరంగా ఉంటుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు తమ విషయంలో కల్పించుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## లింగాపూర్ మోడల్ స్కూల్..

### స్పాట్ అడ్మిషన్స్ నేటి నుంచి..

రామగుండం, జనంసాక్షి :
తెలంగాణ మోడల్ స్కూల్, లింగాపూర్, అంతర్గాన్ మండలం, పెద్దపల్లి జిల్లా లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి బైపిసి, సిఇసి, ఎంఈసి గ్రూపులలో మిగిలి ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయి.స్పాట్ అడ్మిషన్ తేదీలు: ఆగస్ట్ 5 నుండి 15 వరకు స్థలం తెలంగాణ మోడల్ స్కూల్, లింగాపూర్ గ్రూపులు: బైపిసి, సిఇసి, ఐఎంఈసి,ఆసక్తి ఉన్న విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ ( టిసి), పాస్‌పోర్ట్ సైజు ఫోటో లతో హాజరుకావలెను. ఈ అవకాశాన్ని విద్యార్థులు.. తల్లిదండ్రులు వినియోగించుకావాలని ప్రిన్సిపల్ పీ.సదానందం తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలు



**ముస్తాబాద్ ఆగస్టు 04 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం మద్దికుంట అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి సూపర్వైజర్ అరవింద ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నపిల్లలకు పుట్టినప్పుడు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరోగ్యానికి మంచిది డబ్బా పాలు కాదు ముందు తల్లిపాలు ముఖ్యం తల్లులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయమ్మలు చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## భాజపా మహా సంపర్క్ అభియాన్

## కరపత్రాలతో ఇంటింటి కి ప్రచారంలి

**కథలాపూర్, ఆగస్టు 4 (జనం సాక్షి)**
కథలాపూర్ మండలలోని పెగ్గేర్ల మరియు చింతకుంట గ్రామంలో 70, 71, 72 లో బీజేపీ మహాసంపర్క్ అభినయ్ లో భాగంగా ఇంటింటికి బీజేపీ, ప్రతీ ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇందులో బాగంగా. తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరడం జరిగింది. చింతకుంట బిజెపి నాయకులు, మరియు సినీయర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే తగిన బుద్ది చెప్తాం

### కాంగ్రెస్ నాయకులు మహేష్

**రామగుండం, జనంసాక్షి :**
మొర్మూర్ ఎత్తిపోతల పథకం విషయంలో నియోజకవర్గంలోని బీ ఆర్ ఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ప్రజా క్షేత్రంలో తగిన బుద్ది చెప్పాల్సి ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం అన్నారు. సోమవారం అంతర్గాం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మిస్తేనే. కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తన ఫామ్హౌజ్ కు తీసుకుపోగలిగాడని.తన పాద యాత్ర ద్వారా మొర్మూర్ ఎత్తి పోతల పథకం సాధించి.ప్రతి గుంటకు సాగు నీరందించిన ఘనత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దేనని. నిన్న జరిగిన మంత్రుల సభకు వచ్చిన జనాన్ని చూసి ఓర్వలేని బీ ఆర్ ఎస్ నాయకులు పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని అన్నారు ఈ సమావేశంలో రెండు మండలాల కో ఆర్డినేటర్ గాదె సుధాకర్. మాజీ సర్పంచ్ గంగాదరి శ్రీనివాస్ గౌడ్.అల్లనేరడి కనుకయ్య.గుంట లక్ష్మణ్. నాయకులు ఇందిబిల్లి రవీందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్ ఆగస్టు 4( జనంసాక్షి ):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని రామలక్ష్మణపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రమౌళి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయని పని ఒక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రతి గ్రామానికి మారుమూల ప్రాంతానికి అందే విధంగా కృషి చేసిన టువంటి ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు, ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, సిద్ది రెడ్డి, వేణు రావు, మిరియాలుకారి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు , కాంగ్రెస్ మహిళా దల అధ్యక్షులు అనిత, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గాత రాజు, ఉచ్చుటి బాల్ రెడ్డి, మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, రామలక్ష్మపల్లె గ్రామ ప్రజలు పెద్ద పాల్గొన్నారు





## వనమహోత్సవంలో మొక్కలు నాటిన

# ఎక్సైజ్ అధికారులు

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 4 జనంసాక్షి**
వనమహొత్సవం సందర్భంగా మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం ఎక్సైజ్ శాఖ అధికారులు రెండు వేల,,ఈత ఖర్జూర మొక్కలు సోమవారం నాటారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సీఐ షకీర్ హై మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహొత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ మొక్కలు భావితరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఏఎస్ఐ సుదర్శన్,పంచాయతీ కార్యదర్శి భాస్కర్,గౌడ కులస్తులు యాదగిరి గౌడ్, స్కైలబ్ గౌడ్,అశోక్ గౌడ్, నర్సింలుగౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న,ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాగిరెడ్డిపేట గ్రామస్తులు



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 4 జనంసాక్షి..**
మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామస్తులు సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావును కలిసి తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు నాగారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాయంమొల్లా సాయగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సాయ గౌడ్ మాట్లాడుతూ పటేల్ చెరువులో బతుకమ్మ మెట్లు కావాలని కోరడం జరిగింది.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి మంజూరు అయ్యేలా చర్య తీసుకుంటానని మాట ఇచ్చారని తెలిపినారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లె రాజు,వైస్ ప్రెసిడెంట్ కిషన్,స్టాలిన్ సెక్రటరీ గుమస్తా రమేష్,బీసీ సెల్ అధ్యక్షుడు మన్నే యాదగిరి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ అనంతి,సోషల్ మీడియా ఇన్ చార్జర్స్ మ్యాదరి ప్రవీణ్ మంగళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు అత్యంత ఉత్తమ ఆహారం

**రాయికల్ ఆగస్టు4(జనం సాక్షి):**
మండలంలోని ఆలూరు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు గోదావరి,సుజాత తల్లి పాల ప్రాముఖ్యతను గ్రామస్తులకు వివరించడంలో భాగంగా మొదటి 6 నెలలు తల్లి పాలే శిశువుకు అత్యంత ఉత్తమ ఆహారం అనే విషయాన్ని తెలియజేశారు.తల్లి పాల వల్ల శిశువులకు లభించే పోషక విలువలు, రోగనిరోధక శక్తి పెరగడం,మానసిక-శారీరక అభివృద్ధి వంటి ప్రయోజనాలపై తల్లులకు వివరించారు.అదే విధంగా,6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రమ్య, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.







### నేడుబిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను

# దిగ్విజయవంతం చేయండి

**- మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం పిలుపు**

సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి)
 బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై, మొట్టమొదటిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రం ఎంబి గార్డెన్ లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి విచ్చేస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు పర్యటనను దిగ్విజయవంతం చేయాలని, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు బిజెపి నేత గుర్రాల మల్లేశం పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి,రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు,ఉదయం 9.45 నిమిషములకు సుల్తానాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలంకరణ చేసిన అనంతరం నాయకులను,కార్యకర్తలను,ప్రజలనుద్దేశించి మాట్లాడుతారని, అనంతరం భారీ బైక్ కాన్వాయ్ ర్యాలీ తో బయలుదేరి పెద్దపల్లి ఎంబి గార్డెన్ కు చేరుకొని మధ్యాహ్నం12 గంటలకు జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారని గుర్రాల మల్లేశం తెలిపారు. జిల్లాలోని అన్ని మండల, గ్రామాల నుండి బిజెపి సీనియర్ నేతలు, క్రియాశీలక పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని గుర్రాల మల్లేశం పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ బలోపేతం, స్థానిక సంస్థలు, సర్పంచ్, మున్సిపల్, ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల విజయ అవకాశాలపై, రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు దిశ దశ నిర్దేశం చేయనున్నట్లు గుర్రాల మల్లేశం స్పష్టం చేశారు.

## విద్యుత్ ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :**
 పెద్దపల్లి నియోజకవర్గం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన నక్కల రవి ఇటీవల కాలంలో విద్యుత్ ఘాతానికి గురై మరణించగా, అతని కుటుంబానికి విద్యుత్ శాఖ ద్వారా 5,00,000/- రూపాయల చెక్కును అంతేకాకుండా,మండలంలోని కూనారం గ్రామానికి చెందిన సుద్దాల శ్రీనివాస్ బర్రె విద్యుత్ ప్రమాదానికి గురై మరణించగా అతనికి 40,000/- చెక్కును ఎదులాపూర్ గ్రామానికి చెందిన పాణికాల కనకయ్య ఎద్దు ప్రమాదానికి గురై మరణించగా కనకయ్యకు 40,000/- ప్రమాద భీమా చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజవేన సదయ్య, మూల ప్రేసాగర్ రెడ్డి,కల్లేపల్లి జానీ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజుని సన్మానించి కాంగ్రెస్ శ్రేణులు

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 04 (జనంసాక్షి) :**
కమాన్‌పూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ఎంపిక కావడంతో కాలని కాంగ్రెస్ శ్రేణులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారంరాత్రి కమాన్పూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాబోయే కాలంలో మరిన్ని పదవులు అలకరించాలని ఆకాంక్షించారు. వైనాల రాజుని సన్మానించి వారిలో నాయకులు గుండెటీ రాజేశ్, దేవనపల్లి చక్రపాణి, ప్రశాంత్ కుమార్, సంపత్ ఉన్నారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

### ప్రభుత్వపాఠశాలకు బెంచీల వితరణ

సుల్తానాబాద్,ఆగస్టు 04(జనంసాక్షి) :
 మండలంలోనిబొంతకుంటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో డిల్లీ పబ్లిక్ స్కూల్స్ సీఈవో మల్క యశస్వి సహకారం తో లక్ష రూపాయల విలువ గల 20 డబుల్ డిస్క్ బెంచీలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అంద చేశారు.ముఖ్య అతిథిగా గర్రెపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కవిత హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ ఆసరి రాజయ్య,బొంతకుంటపల్లి కార్యదర్శి శ్రీధర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుల సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు సాంబయ్య, సత్తయ్య, చంద్రమౌళి, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనగా, సేవా సమితి ప్రతినిధి రవి మాట్లాడుతూ పాఠశాలకు కాంపౌండ్ వాల్ కూడా కట్టిస్తామనీ,ఇంకా అనేక సౌకర్యాలు ఏర్పాటు కల్పిస్తామని హామీ ఇచ్చారు.గ్రామస్తులందరూ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపకుండా,మన ప్రభుత్వ పాఠశాల కే పంపి సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు.సేవా సమితి ప్రతినిధులు రవి,సాగర్ లను శాలువాతో ఘనంగా గ్రామస్తులందరూ సత్కరించడమైనది.




## కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి వ్యాఖ్యలు ఖండించిన మహేష్

యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 04 (జనంసాక్షి) : రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సత్యం దూరమైన మాటలు కాంగ్రెస్ పార్టీపైన సభకు వచ్చిన మంత్రుల పైన అవగాహన లేకుండా మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం కేడిట్ కెసిఆర్‌కు దక్కుతుందని జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు ఇరికి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కాలనీలో మాట్లాడుతూ అసలు 2018 పథకం ప్రారంభం చేసిన తర్వాత ఎమ్ఎల్ఏగా వున్న చందర్ మీకు ప్రజల పై చిత్తశుద్ధి వుంటే మీ హయాంలో ఎందుకు పథకం పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అపోచ్ కాలువ నిర్మాణం, ఎలక్ట్రానిక్ పానల్ పనులు, సబ్ స్టేషన్ పనులు పూర్తి చేసి పోయిన యాసంగి పంటకు నీరు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌దేన్నారు. అలాగే అంతర్గం మండలం కేంద్రంలో తహాశీల్దార్ ఆఫీసు కోసం 50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా భవనం నిర్మాణం జరుగుతుందని, అలాగే రామగుండం నియోజకవర్గం మొత్తం 6500 తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మీ హయాంలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. నియోజకవర్గం మొత్తంలో 3500 ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చిన ఘనత ఎమ్మేల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్‌దేనని, రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, అలాగే మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉన్నప్పుడు సింగరేణి డిఎమ్ఎఫ్టి 2000 కోట్ల రూపాయలు ఈ ప్రాంతం నుండి సిరిసిల్ల, సిద్ధపెట్, గజేల్ పోయినాపుడు ఎం చేశారని, కాంగ్రెస్ పార్టీపై అసత్యపు ప్రచార మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మారేపల్లి సాగర్, జి కిషోర్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## గొర్రెల దొంగల పట్టివేత

కోనరావుపేట(జనంసాక్షి): మండంలోని నిజామాబాద్ గ్రామ శివారులో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వ్యంలో తనిఖీలు నిర్వహించగా బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన బండి అశోక్ , కెంగర్ల చందులు అనుమానా స్పదంగా వ్యవహరించగా ఎల్లంతకుంట, చందుర్తి కోన రావుపేట పోలీసుస్టేషన్‌ల పరిధిలో గొర్రెలు దొంగతనం చేసినట్టుగా నేరం అంగీకరించారు. వారి వద్ధ నుంచి ఒక ద్విచక్రవాహనం, 2 గొర్రెలు, 2 గొర్రె పిల్లలు, ఒక పొట్టే లును స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన్ గొర్రెలను బెజ్జంకికి చెందిన పత్రి నర్సింహులుకు అమ్మినట్లు తెలిపారు. ఈ దొంగతనం కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ. కోనరావు పేట, పీసీలు రవి, విశాల్, జగన్ లను అభినందించారు

## యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

### రామడుగు ఎస్సై రాజు

**రామడుగు(జనంసాక్షి):**
రామడుగు ఎస్సై రాజు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మండం లోని వెదిర బీసీ హాస్టల్‌లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మాదకద్రవ్యాల వినియోగం వలన ముఖ్యంగా యువతపై కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక ప్రభావాలను వివరించారు. అలాగే, మత్తు పదార్థాలపై నియంత్రణ అవసరాన్ని హైలైట్ చేశారు. తదుపరి నివారణ చర్యలలో భాగంగా, ఆ ప్రాంతంలో డాగ్ స్క్వాడ్ తనిఖీ చర్యలు కూడా చేపట్టడం జరిగింది. మత్తు పదార్థాల గురించి సమాచారం తెలిస్తే 8712670767, 8712670721 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

